క్లుప్తంగా

హోమ్ ఓటింగ్ ప్రక్రియను పరిశీలించిన ఆర్వో



కొత్తూరులో హోమ్ ఓటింగ్ ప్రక్రియను పరిశీలించిన ఆర్వో, జేసీ లావణ్యవేణి

పెదపాడు: ఎన్నికల కమిషన్ 80 ఏళ్లు దాటిన, మంచం మీద నుంచి కదలలేని ఓటర్లకు ఇంటి వద్దకే ఓటు హక్కును వినియోగించుకునేలా ఏర్పాట్లు చేసింది. శుక్రవారం మండలంలోని ఓటర్లకు ఓటు హక్కును వినియోగించుకునేలా ఎన్నికల అధికారులు ఏర్పాట్లు చేశారు. కొత్తూరు, తాళ్లగూడెంలో దెందులూరు ఆర్వో, జేసీ లావణ్యవేణి ఓటర్ల ఇళ్లకు వెళ్లి బ్యాలెట్ వినియోగించుకుంటున్న విధానాన్ని పరిశీలించారు.

హోమ్ ఓటింగ్ ప్రారంభం

దెందులూరు: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు దెందులూరులో శుక్రవారం హోమ్ ఓటింగ్ ప్రారంభమైందని దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జేసీ బీ.లావణ్యవేణి అన్నారు. శుక్రవారం దెందులూరు ఆర్వో కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ నియోజకవర్గం నాలుగు మండలాల్లో నిర్వహించిన హోమ్ ఓటింగ్ తీరును ఆమె స్వయంగా పరిశీలించినట్టు తెలిపారు. 95 మంది ఓటర్లు హోమ్ ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకున్నారని, వీరిలో తొలిరోజు 87 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో శనివారం కూడా కొనసాగుతుందన్నారు. ప్రతి టీమ్‌లో పీఓ, ఏపీఓ, మైక్రో అబ్జర్వర్, ఆర్మ్‌డ్ పోలీస్, వీడియోగ్రాఫర్లను నియమించామన్నారు. కార్యక్రమాన్ని రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ ఆర్వో కుమార్ పర్యవేక్షిస్తున్నారన్నారు.

మహిళలకు అండగా నిలిచిన సీఎం జగన్

గణపవరం: ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలోని మహిళలకు అండగా నిలిచిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు అందరూ మద్దతునిలవాని వైఎస్సార్ సీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు సతీమణి ఆదివల్లీ రమణి జెడ్పీటీసీ దేవారపు సోమలక్ష్మి కోరారు. శుక్రవారం గణపవరం మండలం ముగ్గళ్ల, వల్లూరులో వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే వాసుబాబు కుమార్తెలు స్నిగ్ధ, ప్రజ్ఞ, సోదరుల భార్యలు మాణిక్యాంబ, కల్పన, నాయకులు దేవారపు బాబులు, దుర్గాప్రసాద్, గోపాలకృష్ణ, ఎస్‌టీపీ పవన్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలి

దెందులూరు: వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి సోదరిమణులు వెంకటలక్ష్మి, శ్రీవల్లి శుక్రవారం దెందులూరులోని పలు వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. కనక దుర్గమ్మ ఆలయ ట్రస్టుబోర్డు డైరెక్టర్ తొత్తడి వేదకుమారి, పార్టీ దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, జెడ్పీటీసీ నిట్టా లీలా నవకాంతం, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దెందులూరు గ్రామ కమిటీ అధ్యక్షులు పోకల రాంబాబు, కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ కొలుసు గణపతిరావు, పార్టీ జిల్లా కార్యదర్శులు చల్లా మేరి రాజు, కట్టా ఏసుబాబు, దెందులూరు ఏఎంసీ డైరెక్టర్ పులిపాటి శ్యామలాదేవి, మండల యువజన విభాగం అధ్యక్షుడు గొరిపర్తి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ మొటపర్తి సాయికుమారి రాంబాబు, తొత్తడి కృష్ణ, డీబీఆర్కే చౌదరి, రాము, కమ్ముల రవి, కృష్ణవేణి, క్రీస్తు రాజు, సునీల్ ఉన్నారు.

అభివృద్ధిని చూసి ఓటు వేయండి

ఏలూరు రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఐదేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓటు వేయాలని దెందులూరు ఎమ్మెల్యే అభ్యర్థి కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. ఏలూరు రూరల్ మండలం పాలగూడెంలో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి మాట్లాడుతూ పాలగూడెం గ్రామాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేసి చూపించామని, సీసీ రోడ్లు, డ్రెయినేజీ, రైతు భరోసా కేంద్రం, సచివాలయం, ఎస్సీ కమ్యూనిటీ హాలు, ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మాణం పూర్తి చేశామని వివరించారు. గ్రామంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు. అబ్బయ్యచౌదరికి గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. పార్టీ నాయకులు ఊదరగొండి చంద్రమౌళి అబ్బయ్యచౌదరికి గజమాల వేశారు. సర్పంచ్ పత్యాల సునీత, పార్టీ మండలాధ్యక్షుడు తేరా ఆనంద్‌తో కలిసి అబ్బయ్య చౌదరి వ్యాన్, బైక్‌పై ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి తనను గెలిపించాలని అభ్యర్థించారు. గోఖనేషు, కోటేశ్వరరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యావేత్త సత్యనారాయణ మృతి

దెందులూరు: విద్యావేత్త, పలు విద్యా సంస్థల అధినేత సుగ్గిశెట్టి సత్యనారాయణ (85) శుక్రవారం ఆయన నివాసంలో కన్నుమూశారు. దెందులూరులో జన్మించిన సత్యనారాయణ రవీంద్ర విద్యానగర్ పాఠశాలను స్థాపించారు. నర్సింగ్ కళాశాల, డీఈడీ కళాశాలను ఆయన ఏర్పాటు చేశారు. కోస్తా జిల్లాల్లో విద్యా సంస్థల అధినేతగా, విద్యావేత్తగా, సామాజిక రంగాల్లో సేవకుడిగా సత్యనారాయణకు ఎంతో పేరుంది.

సర్కారు బడి నాడు శిథిలం.. నేడు సుందరం

- సరస్వతీ నిలయాల్లో ఆధునిక వసతులు
- విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ
- కార్పొరేట్‌కు దీటుగా డిజిటల్ బోధన
- పేద విద్యార్థుల చదువుకు జగనన్న భరోసా



భీమడోలులో నాబార్డు నిధులతో సుందరంగా నిర్మించిన ఉన్నత పాఠశాల భవనం



అన్నేవారిగూడెం యూపీ పాఠశాలలో డిజిటల్ బోర్డులపై బోధన చేస్తున్న ఉపాధ్యాయుడు (ఫైల్)

భీమడోలు: జగనన్న ప్రభుత్వం విద్యకు పెద్ద పీట వేసింది. స్వాతంత్య్రం వచ్చిన తర్వాత పేద విద్యార్థులు చదువుకునే సర్కారీ బడులకు రెండు దశల్లో కోట్ల రూపాయల వ్యయంతో నాడు-నేడులో మౌలిక వసతులన్నీ సమకూర్చింది. కార్పొరేట్‌కు దీటుగా సర్కారు బడుల దశదిశ మార్చేసింది. నాణ్యమైన విద్యను పేద విద్యార్థుల చెంతకు చేర్చి వారి బంగారు భవిష్యత్తుకు అభివృద్ధి బాటలు వేయాలన్న ఏకైక సంకల్పం, వారికి మనం అందించే ఆస్తి ఏదైనా ఉంది అంటే అది చదువే అని నమ్మిన సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వ బడుల రూపురేఖలు మార్చడమే లక్ష్యంగా మన బడి నాడు- నేడు పథకాన్ని అమలు చేశారు. స్వాతంత్య్రం వచ్చిన తర్వాత పాఠశాలలను అభివృద్ధి చేయడంతో ఏపీ దేశానికి తలమానికంగా నిలిచింది. విద్యారంగంలో ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు సత్ఫలితాలిస్తున్నాయి. భీమడోలు మండలానికి కోట్లాది రూపాయల నిధులను వెచ్చించి శిథిలావస్థకు చేరిన కూలేందుకు సిద్ధంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేశారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో రూ.29.674 కోట్లతో పాఠశాలలను అభివృద్ధి చేసారు. డ్రాపుట్స్ రేటును తగ్గించాలని భావించి ప్రభుత్వం నాడు- నేడు పథకాన్ని అమలు చేయడంతో అది ప్రస్తుతం సత్ఫలితాలిస్తోంది.



గుండుగొలనులోని సుందరంగా ముస్తాబైన ఫౌండేషన్ ప్లస్ స్కూలు

ఉంగుటూరు నియోజకవర్గంలో

మండలం	విద్యార్థులు	పాఠశాలలు	వెచ్చించిన నిధులు (రూ.కోట్లు)
భీమడోలు	4,800	36	6.574
ఉంగుటూరు	5,663	65	8.906
నిడమర్రు	2,910	40	5.982
గణపవరం	8,600	56	8.212

సమకూరిన సౌకర్యాలు

పాఠశాలలను అన్ని హంగులతో అభివృద్ధి పర్చాలన్న సంకల్పంతో ప్రభుత్వం 9 రకాల మౌలిక వసతులను కల్పిస్తోంది. వాటిలో టాయిలెట్ల నిర్మాణం, ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లతో విద్యుదీకరణ, తాగునీటి సరఫరా, విద్యార్థులు, టీచర్లకు ఫర్నిచర్, పాఠశాలలకు పెయింటింగ్, పాఠశాలలో మైనర్, మేజర్ మరమ్మతులు, ఆకుపచ్చ సుద్ద బోర్డులు, ఇంగ్లీషు ల్యాబ్స్, పాఠశాలల చుట్టూ ప్రహరీ గోడలను నిర్మిస్తున్నారు. పాఠశాలలో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు,ఆయాలను నియమించింది. విద్యార్థులకు ట్యాబ్‌లు అందించారు.

చదువే ఆస్తి అని నమ్మిన నేత సీఎం వైఎస్ జగన్



స్వాతంత్య్రం వచ్చిన తర్వాత ఇంతలా ప్రభుత్వ పాఠశాల లను అభివృద్ధి చేసిన పాలకులను చూడలేదు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్య, వైద్యానికి పెద్ద పీట వేసారు. పిల్లలకు ఇచ్చే ఆస్తి చదువు అని నమ్మిన నేత జగన్. నాలుగు మండలాల్లో నాడు-నేడులో రూ.30 కోట్లు వెచ్చించారు. నాబార్డ్ నిధులతో ఉన్నత పాఠశాలల్లో అదనపు తరగతి గదులను నిర్మించారు. తరగతి గదులను సుందరంగా తీర్చిదిద్ది డిజిటల్ విద్య, పౌష్టికాహారం అందిస్తున్నారు.

– పుప్పాల వాసుబాబు, ఎమ్మెల్యే, ఉంగుటూరు



ఎంఎంపురం ఉన్నత పాఠశాల



అన్నేవారిగూడెంలో ట్యాబ్‌లో పాఠాలను శ్రద్ధగా చూస్తున్న విద్యార్థులు (ఫైల్)



భీమడోలు- 4 ప్రాథమిక పాఠశాల



పాతూరు పాఠశాల చుట్టూ నిర్మించిన ప్రహరీ

ప్రశాంతంగా ఇంటి వద్ద ఓటింగు ప్రక్రియ ప్రారంభం

ఉంగుటూరు: ఇంటి వద్ద ఓటింగు నిర్వహించే ప్రక్రియ శుక్రవారం నిర్వహించారు. నియోజకవర్గంలో 8 బృందాలుగా అధికార్లు వెళ్లి ఇంటి వద్ద ఓటింగు ప్రక్రియ బందోబస్తు నడుమ నిర్వహిస్తున్నారు. ఉంగుటూరు మండలం కాగుపాడులో నిర్వహించిన ఈ ప్రక్రియను ఎన్నికల రిటర్నింగు అధికారి ఎస్‌కే ఖాజావలి పర్యవేక్షించారు. 12 డి ద్వారా దరకాస్తు చేసుకున్న 85ఏళ్లు పైబడిన ఓటర్లకు దేశంలోనే ప్రథమంగా ఇంటి వద్దనే ఓటింగు వేసే సదుపాయం ఎన్నికల కమిషన్ కల్పించింది. ఉంగుటూరు నియోజకవర్గంలో అనుమతి పొందిన 223మంది ఇంటివద్ద ఓటింగు వేసేందుకు ఏర్పాట్లు చేశారు.

ఈవీఎంలలో బ్యాలెట్ పత్రాల అమరిక

ఉంగుటూరు: పోలింగు యంత్రాలకు బ్యాలెట్ పత్రాలు అమర్చే ప్రక్రియ శుక్రవారం నిర్వహించారు. ఆర్వో ఖాజావల్లి ఈ ప్రక్రియను పరిశీలించారు. నారాయణపురం జిల్లా పరిషత్తు హైస్కూల్లో ఈ ప్రక్రియ నిర్వహించారు. 214 పోలింగు కేంద్రాల్లో ఈవీయం (ఓటింగు యంత్రం), వీవీపాట్, బీయూ (బ్యాలెట్ యూనిట్)ల్లో పోటీల్లో ఉండే అభ్యర్థుల బ్యాలెట్ పత్రాలను పొందుపరిచే ఈవీయం ప్రక్రియ మిషన్‌ను పగబ్బందీగా చేపట్టామని ఈ సందర్భంగా ఆర్వో వివరించారు. ఈ ప్రక్రియలో సహాయ ఎన్నికల రిటర్నింగు అధికార్లు వెంకటశివయ్య, వరహాలయ్య, డీటీ బొడ్డేపల్లి ప్రసాదు, ఎన్నికల డీటీ పోతురాజు పాల్గొన్నారు.



కాగుపాడులో ఇంటి వద్ద ఓటింగు ప్రక్రియను పరిశీలిస్తున్న ఆర్వో ఖాజావలి

సంక్షేమ పాలన కొనసాగాలంటే జగన్ రావాలి

గణపవరం: రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగనే రావాలని గణపవరం మండల పార్టీ బాధ్యుడు పుప్పాల చినబాబు అన్నారు. శుక్రవారం గణపవరం తోటలో ఉంగుటూరు వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పుప్పాల వాసుబాబును గెలిపించాలని కోరుతూ పార్టీ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ మూర అలంకారం, గణపవరం ఎంపీపీ అర్ధవరం రాము,పార్టీ మండల కన్వీనర్ దండు రాము, ఎంపీటీసీ సలాది రత్నకుమారి, దండు రవి, బత్తి సీతామహాలక్ష్మి, సొసైటీ అధ్యక్షుడు కొనిశెట్టి రమేష్, కాకర్ల శ్రీను, రొంగల శ్రీను, పసుపులేటి నాగేశ్వరరావు, తంగెళ్ల వీరాస్వామి, మూర భాస్కరరావు, ఉండి అంతర్వేది, కూసంపూడి రామకృష్ణ, రుద్రరాజు సుబ్బరాజు, సరిపల్లె చిన్నా, అవంతి సత్తిబాబు, తెనాలి సునీల్ పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే దాడులు

- హింసను ప్రోత్సహిస్తున్న చింతమనేని
- ఎన్ని గొడవలు చేసినా గెలిచేది మేమే
- కొఠారు అబ్బయ్యచౌదరి వెల్లడి

పెదవేగి : దుర్మార్గుడైన చింతమనేని ప్రభాకర్‌కు టీడీపీ బీ ఫాం ఇచ్చినప్పటి నుంచి ప్రతి రోజూ నియోజకవర్గంలో ఎక్కడో ఒకచోట గొడవలు, ఘర్షణ వాతావరణం సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కొఠారు అబ్బయ్యచౌదరి ఆగ్రహం వ్యక్తం చేశారు. పెదవేగి మండలం విజయరాయిలో శుక్రవారం అర్ధరాత్రి వైఎస్సార్‌సీపీ, టీడీపీ శ్రేణుల మధ్య జరిగిన ఘర్షణలో గాయపడి చికిత్స పొందుతున్న పలగాని జయేంద్ర, రాజులపాటి దుర్గ, లేగల గణపతి, జోగి నరసింహలను మరొకొంత మంది వైఎస్సార్‌సీపీ కార్యకర్తలను ఆయన పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గడచిన రాత్రి కొప్పాకలో తన ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఇంటికి వచ్చిన మా కార్యకర్తలపై వైఎస్సార్‌సీపీ జెండాలు చూసి ఓర్వలేక చింతమనేని ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు అన్యాయంగా బైక్‌తో ఢీకొట్టి, సీఎం జగన్, తన ఫొటోలున్న మోటారు సైకిళ్లను ధ్వంసం చేశారని అన్నారు. బైక్‌లను తగలపెట్టండని చింతమనేని హింసాత్మక చర్యలను రెచ్చగొట్టడం దుర్మార్గమన్నారు. ఘర్షణలో గాయపడిన వారిని ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్న సమయంలో భారీ సంఖ్యలో టీడీపీ వర్గీయులు ఆసుపత్రికి వచ్చి తలుపులు పగులగొట్టుకుని వెళ్లి, బాధితులను చంపేస్తామంటూ చింతమనేని సమక్షంలోనే బెదిరించారని అన్నారు. వైఎస్సార్ సీపీ ప్రచారంలో పాల్గొని ఇంటికి వెళ్లిన కార్యకర్తలపై అన్యాయంగా దాడి చేశారని, జనాదరణ లేక చేస్తున్న పనులన్నీ దెందులూరు నియోజకవర్గ ప్రజలు గమనిస్తున్నారని అబ్బయ్యచౌదరి చెప్పారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు నాయకులు, సంయమనం పాటించాలని కొఠారు విజ్ఞప్తి చేశారు. ఎంత గొడవలు కొట్లాటకు పాల్పడినా భయపడేది లేదని, ఓటమి భయమని తెలిసిన చింతమనేని ఇలాంటి అకృత్యాలు చేస్తున్నాడని అన్నారు. భారీ మెజార్టీతో విజయం సాధించి దెందులూరును కైవసం చేసుకుంటామని కొఠారు అన్నారు.

దాడి ఘటనపై కేసు నమోదు

దాడి ఘటనపై 324 సెక్షన్‌లో కేసు నమోదైందని, వైఎస్సార్‌సీపీ కార్యకర్త పలగాని జయేంద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు టీడీపీకి చెందిన 10 మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వి రాజేంద్రప్రసాద్ తెలిపారు. టీడీపీకి చెందిన పర్వతనేని ప్రభాకర్ వైఎస్సార్‌సీపీకి చెందిన 8 మందిపై కౌంటర్ ఫిర్యాదు చేశారని ఎస్సై తెలిపారు.



విజయరాయి వైఎస్సార్‌సీపీ-టీడీపీ వర్గీయుల మధ్య జరిగిన దాడిలో గాయపడిన వారిని పరామర్శిస్తున్న కొఠారు అబ్బయ్యచౌదరి



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పలగాని జయేంద్ర



బైక్‌తో ఢీకొట్టడంతో గాయపడిన రాజులపాటి దుర్గ

జగనన్న పాలనలో ఇంటింటికీ సంక్షేమ లబ్ధి

ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

ఉంగుటూరు: జగనన్న పాలనలో సంక్షేమం ప్రతి ఇంటింటికీ అందిందని వైఎస్సార్ సీపీ అభ్యర్థి ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. శుక్రవారం మండలంలోని రావులపర్రు, దొంతవరం, కాగుపాడు, బొమ్మిడి, ఉప్పాకపాడు, బాదంపూడి, వెల్లమిల్లిలో ఆయన విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంలో ఆయా గ్రామాల సెంటర్లలో వాసుబాబు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాను గుర్తుపై వేసి తనను, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. మండల పార్టీ అధ్యక్షుడు మరడ మంగరావు, జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి, నాయకులు గాది రమణ, సర్పంచి పైడి వెంకటరమణ, కడియాల జానకీరామ్, కడియాల సుధీష్ణ, ఉసురుమర్తి విజయభాస్కర్, వంకిన భారతి, కంబంపాటి సూరిబాబు, అడపా పెద్దిరాజు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళా సాధికారతే లక్ష్యంగా జగన్ పాలన

భీమడోలు: మహిళా సాధికారతే లక్ష్యంగా కృషి చేసిన సీఎం వైఎస్ జగన్‌ను గెలిపించాలని కోరుతూ మండలంలోని మహిళా ప్రజాప్రతినిధులు విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేసారు. కొల్లేరు చెట్టున్నపాడులో శుక్రవారం వైఎస్సార్‌సీపీ మహిళా ప్రజాప్రతినిధులు ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను అందించి ఓట్లు అభ్యర్థించారు. జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ, ఏఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమ, సర్పంచులు జల్లూరి వెంకట నరసమ్మ, పాము సునీత, దాయం సుజాత, వనమాల సుజాత, మండల యూత్ కార్యదర్శి జీవీ రాజు, మేడిశెట్టి వెంకట్ పాల్గొన్నారు. గుండుగొలనులో ఉపసర్పంచ్ ఎం.సూర్యనారాయణరాజు ప్రచారం చేసారు. డోకల మురళీ, నల్ల శంకర్, గొటి కల మురళి, షేక్ జహీర్, నల్ల శ్రీను, వగ్వాల రామస్, నాగనబోయిన కృష్ణ, సత్తా నరసింహులు పాల్గొన్నారు. పోలసానిపల్లిలో సర్పంచ్ షేక్ రహీమాబేగం, ఎంపీటీసీ అంబటిదేవీ వార్డుల్లో ప్రచారం చేశారు. చెరుకూరి కమల, ఈతకోట ఆనంతలక్ష్మీ, కంతేటి పెద్దిరాజు, అంబటి నాగేంద్ర ప్రసాద్, షేక్ హసేనా, కోట శంకర్, పీవీ లక్ష్మీనారాయణ, పెద్దబాబు చౌదరి, సుబ్రహ్మణ్యం, సారిక వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



దొంతవరంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే వాసుబాబు



పోలసానిపల్లిలో ఓట్లు అభ్యర్థిస్తున్న ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నేతలు

ఎన్నికల ప్రక్రియపై పీవో, ఏపీవోలకు శిక్షణ



వీవీ ప్యాట్‌లలో ఎన్నికల గుర్తులు లోడ్ చేయిస్తున్న జేసీ, ఆర్వో లావణ్యవేణి

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట)/ పెదపాడు : దెందులూరు నియోజకవర్గానికి నియమితులైన ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు ఈ నెల 4,5 తేదీల్లో సీఆర్ఆర్ మహిళా కళాశాలలో శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు దెందులూరు ఆర్వో, జేసీ బి. లావణ్యవేణి తెలిపారు. దెందులూరు నియోజకవర్గంలో ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి సీఆర్ఆర్ మహిళా కళాశాల పీజీ బ్లాక్‌లో ఈనెల 4,5 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటీ సెంటర్‌ను ఏర్పాటు చేశామన్నారు. దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్నికల్లో పాల్గొనే సిబ్బంది, పీవో, ఏపీవోలు, సహాయ పోలింగ్ సిబ్బంది, పోలీస్ డిపార్ట్‌మెంట్, అత్యవసర సర్వీసు సిబ్బంది, సదరు అవకాశాన్ని వినియోగించుకొని పోస్టల్ బ్యాలెట్‌ను ఉపయోగించుకోవాలన్నారు. శుక్రవారం సీఆర్ఆర్ మహిళా కళాశాలలో భద్రపరిచిన వీవీప్యాట్‌లలో బెల్ కంపెనీ ఇంజనీర్ల సహాయంతో దెందులూరు నియోజకవర్గం, ఏలూరు పార్లమెంటుకు పోటీచేస్తున్న అభ్యర్థుల గుర్తుల లోడింగ్ ప్రక్రియ అభ్యర్థుల సమక్షంలో చేశామని తెలిపారు.

అభివృద్ధి, సంక్షేమ పాలనకు మద్దతునివ్వాలి

ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

దెందులూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి, సంక్షేమం చేస్తారని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. శుక్రవారం దోసపాడులో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కొఠారు అబ్బయ్యచౌదరి, కారుమూరి సునీల్ కుమార్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. తొలుత మేరిమాత టవర్ నుంచి గ్రామంలో ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులతో కలిసి వైఎస్సార్‌సీపీ యూత్ సభ్యులు బైక్ ర్యాలీ నిర్వహించారు. కొవ్వలిలో ఎమ్మెల్యే అభ్యర్థి కొఠారు, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే కొఠారు మాట్లాడుతూ కొవ్వలి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. నియోజకవర్గ పరిశీలకులు, టీటీడీ బోర్డు మెంబరు నెరుసు నాగసత్యం, ఏఎంసీ వైస్ చైర్మన్ కాటి సుధాకర్, మండల వైస్ ఎంపీపీ గొల్ల నాగరాజు, మండల పార్టీ అధ్యక్షుడు కామిరెడ్డి నాని, జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు, సర్పంచ్ ఇంటేటి మధులత, కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ కొమ్మిన రాము, ఎంపీటీసీలు గొరిపర్తి వరలక్ష్మి, పెద్దిశెట్టి రోహిణి, జిల్లా కార్యదర్శులు గొల్లా వీరాస్వామి, గొల్ల కిరణ్, సర్పంచులు బోదుల స్వరూప్, పీ.సునీత, నాయకులు సోమేశ్వరరావు, పోలయ్య, నాగభూషణం, ఎస్. సుధాకర్, మహేంద్ర, మారయ్య, గృహసారథులు ఉన్నారు. ఏఎంసీ వైస్ చైర్మన్ కాటి సుధాకర్, నాయకుల ఆధ్వర్యంలో కొవ్వలిలో యూత్ నాయకులు ద్విచక్రవాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు.

జెడ్పీ చైర్‌పర్సన్ ప్రచారం

పెదపాడు: పెదపాడులో జెడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ యాదవ్‌కు భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీసీ సెల్ అధ్యక్షుడు, ఏలూరు నియోజకవర్గ పరిశీలకుడు ఘంటా ప్రసాదరావు, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ అక్కినేని గోపీ చంద్ర దుర్గా ప్రసాద్, పెదపాడు సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్, పెదపాడు మండల వైస్ ఎంపీపీ రెడ్డి స్వర్ణకుమారి, నరహరిశెట్టి సోంబాబు, కొల్లేరు మురళీ, రెడ్డి సతీష్ , పెద్దింటి రంగారావు పాల్గొన్నారు.

అప్పనవీడులో ఎన్నికల ప్రచారం

పెదపాడు: ఏఎంసీ చైర్మన్ అప్పన ప్రసాద్, వైస్ ఎంపీపీ అప్పన పద్మావతి, ఎంపీటీసీ బుద్దే రామసీత సర్పంచ్ చిన్నాల ఝాన్సీ అప్పనవీడులో ప్రచారం చేశారు.

రామశింగవరంలో హోరెత్తిన ప్రచారం

పెదవేగి : మండలంలోని రామశింగవరంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు ప్రచారం హోరెత్తించారు. కొఠారు అబ్బయ్య చౌదరిని గెలిపించాలని కోరుతూ పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.



కొవ్వలి ప్రచారంలో పాల్గొన్న కొఠారు, కారుమూరి సునీల్ కుమార్



పెదపాడులో ఓట్లు అభ్యర్థిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, నాయకులు